

# నవభూమి

తెలంగాణ

అనుబంధం

04 అక్టోబర్,2024 శుక్రవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


### మంచిర్యాలలో మల్టీ స్పెషాలిటీ

# మతా శిశు ఆసుపత్రి



**(మంచిర్యాల అక్టోబర్ 03 నవభూమి) :** మంచిర్యాల ఐబి చౌరస్తాలో సూపర్ స్పెషాలిటీ మాతా శిశు ఆసుపత్రి కి గురువారం మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆసుపత్రిని నిర్మించడం వల్ల నాజన్మ చరిత్రాత్మమైందని అన్నారు.అనాలోచితంగా మాతా శిశు ఆసుపత్రిని గోదావరి ఒడ్డున నిర్మించి,మార్కెట్ ను నడిఓడ్డులో నిర్మాణం చేపట్టారని ఆరోపించారు.సమీకృత భవనాన్ని కూల్చివేసి ఆస్థలంలో మూడు వందల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంచిర్యాల జిల్లాతో పాటు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాతోపాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఏడు అంతస్తుల్లో ఆధునీక సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. రెండు అంతస్తులో తక్కువ ఖరీదు తో ఉన్నత వైద్యం అందిస్తారని తెలిపారు.

◆ **శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్**

రెండున్నర ఏండ్లలో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు తొలి విడతగా కేటాయించినట్లు వివరించారు. మిగతా నిధులు దశల వారిగా విడుదల అవుతాయని ఆసుపత్రి నిర్మాణం నిరాటకంగా నిర్ధేశిత గడువులోపు జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే రాల్లవాగు నుంచి లోతట్టు ప్రాంతాలకు వరద బెడద లేకుండా కరకట్ట నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద అంతర్జాతీయ స్థాయి ఫిష్ పాండ్ నిర్మించనున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ ఛైర్మన్ లు ఉప్పలయ్య, సూరిమిల్ల వేణు నియోజకవర్గంలోని నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 'పోషణ్ మహా'తో ఆరోగ్యం

మంత్రి శ్రీధర్ బాబు



**మంథని-నవభూమి :** పిల్లలకు మంచి పోషకాహారం అందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం 'పోషణ్ మహా-24'ను తెచ్చిందని, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ఈ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. మంథనిలోని శివ కిరణ్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన 'పోషన్ మహా- 24' ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ఆయన పాల్గొన్నారు.గర్భిణులు, బాలింతలు, పిల్లలకు విశేష సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పుట్టిన శిశువు దగ్గరి నుంచి ఆరేండ్ల వయసు పిల్లల దాకా పోషకారం అందిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని చెప్పారు. జిల్లాలో ఎకడైనా అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల పోస్టులు ఖాళీ ఉంటే వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల ఆరోగ్య పరిస్థితులు చెక్ చేసేందుకు మెడికల్ క్యాంపు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయని, కర దీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన అందించాలని సూచించారు. ఆ తర్వాత మంత్రి విలోచవరం అంగన్‌వాడీ సెంటర్ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిషరించారు.అనంతరం స్వచ్ఛతా హీ సేవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంథని ఆర్డీవో హనుమా నాయక్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, సీడీపీవోలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా

# కలిసిన వీపనగండ్ల నూతన ఎస్సై కె,రాణి


◆ విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించొద్దు

◆ శాంతి భద్రతలపై అప్రమత్తంగా ఉండాలి,, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వీపనగండ్ల అక్టోబర్ 4 నవభూమి :** వీపనగండ్ల ఎస్సై కె,రాణి వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో జిల్లా ఎస్పీ సెలవులో ఉన్నందున గురువారం రోజు విధుల్లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో స్వయంగా వెళ్లి కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి రావుల గిరిధర్ మాట్లాడుతూ,,,విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కె, రాణి మహబూబ్ నగర జిల్లా సిసిఎస్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ వీపనగండ్లకు బదిలీపై వచ్చారు.వీపనగండ్లలో ఎస్సైగా పనిచేసిన నందీకర్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ ఎస్సైగా బదిలీపై వెళ్ళారు.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆయన ప్రజలను కోరారు

# ఎంగిలిపూల సంబురం




**కరీంనగర్ -నవభూమి :** ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళ కూడళ్లలో ఉంచి ఆటపాటలతో సందడి చేశారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..అంటూ ఆటపాటల్లో మునిగితేలారు. చీకటి పడ్డ తర్వాత బతుకమ్మ తెప్పలు, సమీపంలోని వాగులు, ఒర్రెల్లో నిమజ్జనం చేశారు. వేములవాడ రాజన్న ఆలయ ఆవరణలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ ఆడారు.

## దుర్గామాత శరన్నవరాత్రులు ప్రారంభం



**చొప్పదండి, అక్టోబర్3 ( నవభూమి)** :చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయం వైశ్యభవన్ లో గురువారం దుర్గా దేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. 13వ వార్షికోత్సవం గా జరుపుకుంటున్న కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెదురుగట్టలో దేవి నవరాత్రోత్సవాలు



**చొప్పదండి,అక్టోబర్3(నవ భూమి):** శరన్నవరాత్రుల్లో భాగంగా మండలం లో దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగ ప్రారంభం అయ్యాయి. మండల పరిధి లోని వెదురుగట్ట గ్రామంలోని పద్మ శాలి వీధిలో శ్రీ వినాయక యూత్ క్లబ్ అద్వర్యం లో ప్రతి ఏడు లాగే ఈయేడు కూడా గురువారం ఘనంగా ప్రారంభించారు. మిరుమిట్లు గొలిపేలా మండపాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చి దిద్ది అందులో అమ్మవారి ప్రతిమను పెట్టారు. ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా దేవి నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్దలతో నియమ నిబంధనలతో నిర్వహిస్తున్నామని కోరిన కోరికలు నెరవేరుతున్నాయని అన్నారు . ఈ తొమ్మిది రోజుల పాటు అమ్మవారు తొమ్మిది అవతారాల రూపంలో అలంకరిస్తామని ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి ఆయా రోజును బట్టి ప్రసాదంగా పులిహోర ,లడ్డు, చక్ర పొంగలి ,బెల్లపు పొంగలి ,శెనిగలు ,నివేదనగా సమర్పించడం తో పాటు ఈ తొమ్మిది రోజులు ఆయా రోజును బట్టి తొమ్మిది రకాల చీరలతో అమ్మవారిని అలకరిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున ఉత్తర భారతంలో కలశాన్ని ప్రతిష్టించి, శైలపుత్రి దేవిని గా పూజించారు. గురువారం అమ్మవారు బాలాత్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు . రెండోరోజు అమ్మవారు వేదమాత శ్రీ గాయత్రీ దేవిగా ,మూడో రోజు అమ్మవారు ప్రాణకోటి ఆకలి తీర్చే అన్నపూర్ణ మాతగా, నాలుగోరోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా ఐదో రోజు అమ్మవారు శ్రీ చండీ దేవిగా ,ఆరో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా ,ఏడో రోజు అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో ,ఎనిమిదో రోజు దుర్గాష్టమి అమ్మవారు దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో , తొమ్మిదో రోజు మహర్నవమి రోజున అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తులకు భక్తుల కు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాకులు చెప్పారు. చివరి రోజు అమ్మవారిని డప్పు చప్పుళ్లతో బాజా బజంత్రీల కోలాట నృత్యాలతో రథం పై గ్రామా ప్రధాన వీధుల గుండా శోభా యాత్ర నిర్వహించి చెరువులో నిమజ్జనం చేయనున్నట్లు శ్రీ వినాయక యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అనుమాండ్ల వినోద్ (బిట్టు), సిరిపురం కమలాకర్ తెలిపారు.

# డిజిటల్ కార్డుల సర్వేలో సమగ్రతకు ప్రాధాన్యం

- కలెక్టర్ క్రాంతి వల్లూరు
- డిజిటల్ కార్డుల సర్వే ప్రారంభించిన కలెక్టర్







**సంగారెడ్డి బ్యూరో నవ భూమి :** సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని తోపుకొండ గ్రామంలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ కోసం చేపట్టిన సర్వేను గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సర్వే ప్రక్రియను సమగ్రంగా, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని ఆమె అధికారులకు కఠిన సూచనలు చేశారు. కలెక్టర్ క్రాంతి వల్లూరు సర్వే నిర్వహణ పద్ధతులను పరిశీలించేందుకు అధికారులతో కలసి గ్రామాన్ని సందర్శించారు. అధికారులు కుటుంబ డేటాబేస్ ఆధారంగా సర్వే చేస్తుండగా, ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సవ్యంగా సేకరణ జరగాలని సూచించారు. సర్వేలో కీలక సూచనలు కలెక్టర్ అధికారులను ఉద్దేశించి, సర్వే సమయంలో ముఖ్యమైన వివరాలు సరిగ్గా పొందుపరచాలని స్పష్టం చేశారు. ఇంటి నెంబరు, చిరునామా, కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యులకు యజమానితో ఉన్న సంబంధం వంటి వివరాలను పూర్తిగా నమోదు చేయాలని, ఏ చిన్న లోపం కూడా ఉంటే తదనంతరంలో ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు. అలాగే, ఎవరూ సర్వేలో భాగం కాకుండా మిగిలిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. డిజిటల్ కార్డుల సర్వే పైలెట్ ప్రక్రియ నిర్ణీత సమయంలోపు పూర్తవ్వాలని, లక్ష్యంగా పెట్టుకున్న సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సర్వేలో నూటికి నూరు శాతం సమగ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఒక్క ఇంటి వివరాలు కూడా మిగిలిపోకుండా అన్ని కుటుంబాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలి. సర్వే ప్రక్రియలో ఒక చిన్న లోపం కూడా ఊహించని ఇబ్బందులు తీసుకురావచ్చు, అందువల్ల అన్ని అధికార యంత్రాంగం ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి అని అన్నారు. సర్వే నాణ్యతకు సంబంధించిన అంశాలను పర్యవేక్షించడంలో జిల్లా యంత్రాంగం కీలక పాత్ర పోషించాలన్నారు. సర్వే ప్రక్రియ ను పర్యవేక్షించేందుకు తహసీల్దార్, ఆర్డీఓ మరియు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రజలలో అవగాహన పెంపు డిజిటల్ కార్డుల సర్వే గురించి గ్రామస్తులకు పూర్తి అవగాహన కల్పించడం, ప్రజలు తమ వివరాలు సక్రమంగా అందజేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర సేవలు మరింత సమర్థవంతంగా అందించే అవకాశం ఉందని ఆమె తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత డేటా సమగ్రతను నిర్ధారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీ ఓ మహేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి టీచర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి బాంబులతోనే పేల్చివేత




**మంచిర్యాల-నవభూమి :** సింగరేణి బాంబులతోనే చెన్నూర్ శనగకుంట మత్తడిని పేల్చివేశారని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే వివేక్ స్వయంగా మాట్లాడిన ఒక వీడియోను విడుదల చేశారు. ఆ వీడియో సారాంశంలో మత్తడి ధ్వంసానికి కారణమైన కాంగ్రెస్ నేతలను రక్షించే విధంగా ఉందని చెన్నూర్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణిలో ఉపయోగించే బాంబుల కారణంగానే పేలుడు జరిగిందని స్పష్టంగా ఎమ్మెల్యే వివేక్ చెపుతుండగా, బాంబులను బయటకు తీసుకొచ్చిన ఆ సింగరేణి ఉద్యోగి ఎవరనేది తేల్చాల్సి ఉంది. సింగరేణి నుంచి ఆ బాంబులు ఎలా బయటకు వచ్చాయి? ఎవరు తీసుకొచ్చారు? సింగరేణి సంస్థలోని గనులు, ఓపెన్ కాస్ట్‌లలో ఈ బాంబులను వినియోగిస్తుంటారు. ఈ బాంబులు బయటకు రావడం అంత సులభం కాదు. కానీ.. చెన్నూర్ మత్తడి పేల్చివేతకు అంత సులభంగా తీసుకొచ్చిన ఉద్యోగి ఎవరు? ఈ పేల్చివేతకు ఉపయోగించిన బాంబులను సరఫరా చేసిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియాలి. చెరువు బఫర్ జోన్‌లో మట్టిని పోసిన ఒక కాంగ్రెస్ నాయకుడి దగ్గరి బంధువు ఆర్‌కే ఓసీపీలో పని చేస్తున్నట్లు సమాచారం. కాగా.. సింగరేణి బాంబులతోనే మత్తడి పేల్చినట్లు ఎమ్మెల్యే వివేక్ చెపుతుండగా, కాంగ్రెస్ నాయకుడి బంధువు అయిన సింగరేణి ఉద్యోగి ద్వారానే ఈ బాంబులు సరఫరా జరిగినట్లుగా తెలుస్తున్నది. కాగా.. రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన ఈ మత్తడి పేల్చివేత కేసును పోలీసులు ఏ రకంగా క్లోజ్ చేయనున్నారు? బాధ్యులపైన చర్యలు ఉంటవా? ఉండవా? అని తేలాల్సి ఉంది. కాంగ్రెస్ నాయకులను తప్పించడం పక్కానా? శనగకుంట మత్తడి పేల్చివేత వ్యవహారంలో కాంగ్రెస్ నాయకులను తప్పించేందుకు అధికార పార్టీ నాయకులు సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే ఈ వ్యవహారంలో నలుగురిని పోలీసులు అరెస్టు చేయగా.. ఇందులో చెన్నూర్ మున్సిపల్ కౌన్సిలర్ భర్తతోపాటు మరో ముగ్గురిని అరెస్టు చూపారు. శనగకుంట బఫర్ జోన్‌లో మట్టి పోయడంతోనే చెరువు నీరు తమ కాలనీలోకి రావడం వల్లే పేల్చినట్లు పోలీసులు చెప్పగా.. కేసు విచారణలో కీలక వ్యక్తులను పోలీసులు పక్కన పెట్టినట్లు సమాచారం. చెరువు బఫర్ జోన్‌లో మట్టిపోసినట్లయితే లబ్ధిపొందేది కాంగ్రెస్ నేత అయిన బాపురెడ్డి కాగా కీలక కాంగ్రెస్ నేతలు ఈ వ్యవహారాన్ని నడిపించినట్లు మంచిర్యాల జిల్లా ప్రజలు గుసగుసలాడుతున్నారు. కాగా.. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ విడుదల చేసిన వీడియోలో ఈ వ్యవహారంలో పరారీలో ఉన్న ఇతర పార్టీ నేతలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించడంపై పలు అనుమానాలు వెలువడుతున్నాయి. మత్తడి పేల్చివేతలో ప్రధానంగా లబ్ధిపొందే నేతలు ఈ వ్యవహారంతో సంబంధం ఉందని ఎమ్మెల్యేకు తెలిసినా ఇతర పార్టీ నేతలను పట్టించి చేతులు దులుపుకునే పరిస్థితి చేస్తున్నట్లు చెన్నూర్ ప్రజలు గుసగుసలు పెట్టుకుంటున్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే చెప్పినట్లు 24 గంటలలోగా ఈ కేసును ముగించినట్లయితే మత్తడి పేల్చివేత వ్యవహారం పక్కదారి పట్టే అవకాశం కనిపిస్తున్నది. కాంగ్రెస్ నాయకులను క్లీన్‌చీట్ ఇచ్చి, ఇతర పార్టీ నాయకులను బలిచేయడానికే ఎమ్మెల్యే వివేక్ తన వీడియో ఎక్కడ కూడా సొంత పార్టీ నాయకులకు సంబంధం ఉంది అని చెప్పలేదని స్పష్టం అవుతుంది. ఇటీవల చెన్నూర్‌లో ఎమ్మెల్యే వివేక్ పర్యటించినప్పటికి మత్తడి పేల్చివేతకు కారణమనే టాక్ వినిపిస్తున్న నేతలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.

# వేహికిల్ వండర్ వాష్ సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి బ్యూరో నవభూమి :** సంగారెడ్డి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల చిన్న నూతంగా ఏర్పాటు చేసిన వండర్ వాష్ వెహికల్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను గురువారం నాడు ప్రారంభించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు . ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ , సీనియర్ నాయకులు దేవి ప్రసాద్ , కాసాల బుచ్చిరెడ్డి ,పట్నం మాణిక్యం, నరహరి రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు ,శ్రవణ్ రెడ్డి, జలంధర్ ,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు







**కాటారం,అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి:** బుధవారం రోజున కాటారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కొట్టే శ్రీశైలం,కొట్టే శ్రీహరి ల తల్లి అనారోగ్యంతో ఇటీవలనే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కొత్తపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుంభం రాంరెడ్డి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని,ధన్వాడ గ్రామానికి చెందిన పబ్బ చందు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు.

# యాసంగి వచ్చినా.. రైతు భరోసా రాలే

**కుమ్రం భీం- నవభూమి** : వానాకాలం పంటల సాగు ముగిసి..యాసంగి పంటల సాగు ప్రారంభమవుతున్నా రైతు భరోసా పెట్టుబడి సాయం అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు పంటలకు కలిపి ఏడాదికి ఎకరానికి రూ.15000 చొప్పున రైతు భరోసా సాయం ఇస్తామని రైతులను నమ్మించి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ చివరికి మొండి చేయి చూపించింది.రైతు భరోసా అటుంచి కనీసం గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చినట్లుగా ఎకరానికి రూ.5 వేలు అయినా ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. పెట్టుబడులు కూడా చేతికి రాని పరిస్థితి నెలకొన్నది.

## పేద ప్రజలందరికీ రాయితీతో కూడిన

# వైద్యం అందించడం అభినందనీయం

- ఘనంగా మా శారద హాస్పిటల్ 4వ వార్షికోత్సవం
- జస్టిస్ సున్నం శ్రీనివాస్ రెడ్డి









**వికారాబాద్ అక్టోబర్ 3 నవ భూమి జిల్లా ప్రతినిధి :** నిరుపేద ప్రజలందరికీ రాయితీతో కూడిన వైద్య సేవలు సమాజ శ్రేయస్సుకై నిరంతరం కృషి చేస్తూ ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగుతున్న డాక్టర్ కొప్పుల రాజశేఖర్ వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మా శారద హాస్పిటల్ 4 వార్షికోత్సవంలో ముఖ్య అతిథులుగా జస్టిస్ సున్నం శ్రీనివాస్ రెడ్డి కొనియాధారు వికారాబాద్ జరిగిన మా శారద నాలుగో వార్షికోత్సవంలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మాతాజీ, జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రముఖ వక్త భాస్కరయోగి, వడ్ల నందు, కెపి రాజు, శివరాజ్, రాజు నాయక్, వెంకటయ్య చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లీగల్ సెల్ కన్వీనర్ రమేష్ ముదిరాజ్ పాండుగౌడ్ మోమిన్ పేట మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి బీజేవైఎం అధ్యక్షుడు ఆశి రెడ్డి మోమిన్ పేట మర్పల్లి బంటు వారం కోట్ పల్లి వికారాబాద్ పరిగి పట్టణాల డాక్టర్లు పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు, లాయర్లు, వ్యాపారవేత్తలు రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలుచేసేదాకా కొట్లాడుతాం

**పాలకుర్తి-నవభూమి :** రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కొట్లాడుతామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టంచేశారు. ఈ నెల 4న నియోజక వర్గంలోని తొర్రూరులో బీఆర్ఎస్ నేతృత్వంలో నిర్వహిస్తున్న రైతుల ఆందోళన, పార్టీ శ్రేణుల రాస్తారోకో కార్యక్రమాలకు మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎర్రబెల్లి కోరారు.మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి, పెద్దవంగర మండల కేంద్రాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో, పాలకుర్తిలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశాలు నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. అలాగే వర్ధన్నపేట మండలం ఇల్లందలో పర్వతగిరి, ఐనవోలు, వర్ధన్నపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సారథ్యంలో దోపిడీదారుల పాలన కొనసాగుతున్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ మంత్రు లు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆర్థిక వనరుల దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.సీఎం రేవంత్‌రెడ్డి వర్గంలో కూడా అసమ్మతి రాజుకుంటున్నదని, ప్రభుత్వం ఉంటుందో, పోతుందో అనే భయంతోనే ఆయన పాలన చేస్తున్నాడన్నారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌ల సారథ్యంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఎదురుదాడిని కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేకపోతున్నదని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో చేపట్టిన మూసీ నది ప్రక్షాళన, హైడ్రా కూల్చివేతలతో వలస కుటుంబాలు, రోజువారీ కూలీలు, నిరుపేదలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తలు నిత్యం ప్రభుత్వ తప్పిదాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించనట్లు రూ.2 లక్షల రుణమాఫీ 50శాతం కూడా ఎక్కడా జరగలేదన్నారు. యాసంగి సీజన్ వచ్చినా రైతు భరోసా పెట్టుబడి సాయం రైతులకు అందలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు పెట్టుబడికి గోసపడకుండా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఏటా ఎకరానికి రూ.10 వేల చొప్పున అందజేశారని గుర్తుచేశారు.



అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే రైతు రుణమాఫీపై ధర్నాకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు. సమావేశాల్లో ఆయా మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు మునావత్ నర్సింహనాయక్, ఐలయ్య, తీగల దయాకర్, తూళ్ల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి సంజయ్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ రామచంద్రశర్మ, నాయకులు పల్లా సుందర్‌రామిరెడ్డి, నల్లా నాగిరెడ్డి, బస్వ మల్లేశం, పేరం రాము, పసునూరి నవీన్, మాచర్ల ఎల్లయ్య, చింత రవి, బొబ్బల ఆశోక్‌రెడ్డి, గాంధీ నాయక్, జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, ఎండీ నయీం, పూస మధు, కుందూరు రాంచంద్రారెడ్డి, అయిత రాంచందర్, పారుపల్లి సుధాకర్‌రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్‌యాదవ్, బెల్లి పెద్దాపురం, గజవెల్లి ప్రసాద్, చిన్నాల ఉప్పలయ్య, బొడ్డు రంగయ్య, కుందూరు యాదగిరిరెడ్డి, భూక్యా క్రాంతి, సుధీర్ కుమార్, జ్ఞానేశ్వరాచారి, వెంకట్రామయ్య, భాస్కర్‌రావు, పటేల్‌నాయక్, రాము, సమ్మయ్య, రఘు, షర్ఫుద్దీన్, వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, అనుదీప్, వర్ధన్నపేట మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, గుజ్జ సంపత్‌రెడ్డి, గుజ్జ గోపాల్‌రావు, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జోహార్ కామ్రేడ్ ఎద్దుల లక్ష్మయ్య ఆయన మృతి గ్రామంలో తీరని లోటు పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం నాయకులు





**వీపనగండ్ల అక్టోబర్ 4 నవభూమి :** వీపనగండ్ల మండల బొల్లారం గ్రామంలో సిపిఎం బొల్లారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ సీనియర్ కార్యకర్త కామ్రేడ్ ఎద్దుల లక్ష్మయ్య (77) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని, వారి భౌతికాయానికి పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, నాయకులు ఎం కృష్ణయ్య, వీ కృష్ణయ్య, బాల గౌడ్ తో కలిసి సిపిఎం పార్టీ జెండా కప్పి, పూలదండలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, ఎం కృష్ణయ్య మాట్లాడుతూ,,, గ్రామంలో పార్టీ ఏర్పడిన తర్వాత నమ్మకమైన కార్యకర్తగా కామ్రేడ్ ఎద్దుల లక్ష్మయ్య ఉన్నారని, పేదవాళ్ల బతుకులు మారాలంటే ఎర్రజెండా పార్టీ మార్గమని,తను నమ్మి,తన కుటుంబాలను కూడా సిపిఎం పార్టీలో ఉండే విధంగా ప్రోత్సహించిన వ్యక్తి అని వారన్నారు. అలాంటి వ్యక్తి ఈరోజు లేకపోవడం చాలా బాధాకరమని వారికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు పగడ సానుభూతి తెలిపారు. అంత్యక్రియలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మండల నాయకులు వి కృష్ణయ్య, బాలగౌడ్, నాయకులు రామకృష్ణ, తిరుపతయ్య, బాల పేరు, వెంకటమ్మ, పార్టీ కార్యకర్తలు, కుటుంబసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

### చింతకాని గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలు ప్రారంభించిన కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్

**కాటారం,అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి** :నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ అన్నారు. గురువారం మండలంలోని చింతకాని గ్రామంలో ప్రధాన వీధులు,చౌరస్తా లో కాటారం ఎస్ఐ అభినవ్ గ్రామస్థులతో కలిసి 4 సీసీ కెమెరా లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ,శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సీసీ కెమెరా ల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడు తుందన్నారు.రోడ్డు ప్రమాదాలు,దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగ పడుతుందన్నారు.గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన గ్రామస్థులతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బందిని పలువురు అభినందించారు.



## ఏడుపాయల్లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- తొలిరోజు బాలాత్రిపుర సుందరి దేవిగా దర్శనం
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాధవానంద సరస్వతి
- స్వామి్న గోకుల్ షెడ్‌లో ప్రత్యేక ఏర్పాట్లు
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రత్యేక పూజలు









**పాపన్నపేట:అక్టోబర్03:నవభూమి** : మెదక్ జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గాభవాని మాత క్షేత్రంలో దసరా సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దుర్గామాతను భాజా భజంత్రీలతో రాజగోపురం నుంచి పల్లకిలో ఊరేగింపు చేసిన అనంతరం గోకుల్ షెడ్ లో ప్రతిష్టించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజైన గురువారం అమ్మవారు బాలాత్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని ముదురు పసుపు వర్ణపు వస్త్రాలతో ముస్తాబు చేసి అభిషేకం, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవాలకు రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన భక్తులతో మాట్లాడుతూ వనం, నీరు కలిసినచోట వనదుర్గా మాత వెలవడం ఇక్కడి ప్రజల అదృష్టం అన్నారు. అమ్మవారిని కొలుస్తున్న ప్రతి ఒక్కరూ అమ్మలో దుర్గమ్మ తల్లిని చూసుకున్నప్పుడే అసలైన పుణ్యం కలుగుతుందన్నారు.నేడు గాయత్రీ దేవిగా.. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అయిన శుక్రవారం నాడు అమ్మవారు గాయత్రి దేవిగా గులాబీ రంగు వస్త్రాలంకరణతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు శరన్నవరాత్రి ఉత్సవాలకు మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఈఓ, అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, మాజీ ఎంపీపీ చందన–ప్రశాంత్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలాగౌడ్, నర్సింహా గౌడ్, పార్శ్వ నర్సింలు, శ్రీకాంతప్ప, శ్రీకాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, ముశెట్టి కిష్టయ్య, భరత్ గౌడ్ బాబర్ మిన్పూర్ నాగరాజు దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్‌లోని పలు మండలాల్లో వర్షం





**వరంగల్–నవభూమి** :ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో పాటు వేగంగా వీచిన గాలులకు విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడగా, పలుచోట్ల వరి తదితర పంటలు నేలవాలాయి. పలు గ్రామాలు విద్యుత్ లేక అంధకారంలో ఉన్నాయి. వరంగల్ నగరంలోని పలు ప్రాంతంలో వర్షం దంచికొట్టింది. భారీగా వీచిన గాలులకు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని బొల్లోనిపల్లె నుంచి రంగాపురం వెళ్లే ప్రధాన రహదారిపై చెట్టు కూలింది. జనగామ మండలంలోని సిద్దెంకి, పెంబర్తి గ్రామాల్లో స్తంభాలు నేలకూలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.వరి, పత్తి, కురగాయల పంటలు దెబ్బతిన్నాయి. మండంలోని చిన్నపెండ్యాల, నష్కల్, రాజవరం, పల్లగుట్టతో పాటు స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో వర్షం కురవడంతో పత్తి, మక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. అలాగే ములుగు జిల్లా కేంద్రంతో పాటు ములుగు మండలంలోని పలు గ్రామాల్లో వర్షం కురిసింది.మల్లంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలోని చెట్టుపై పిడుగుపడి చెట్టు చీలిపోయింది. పాఠశాలకు దసరా సెలవులు కావడంతో పెను ప్రమాదం తప్పింది. అలాగే మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడగా, పలువురి ఇండ్లపై రేకులు ఎగిరిపోయాయి. మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో ఉన్న సుమారు 100 ఏళ్ల నాటి భారీ చింత చెట్టు నేలకూలింది.బోరునర్సాపురం–చెరుపల్లి రోడ్డుపై చెట్లు విరిగి పడ్డాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. వెంకటాపూర్ మండలంలోని పాలంపేట– వెంకటాపూర్ రహదారిలో చెట్లు కూలడంతో గంట పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హనుమకొండ జిల్లా శాయంపేట, ఆత్మకూరు మండలాలతో పాటు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలకొట్టు వద్ద చెట్టు విరిగి 11 కేవీ విద్యుత్ లైన్‌పై పడడంతో విద్యుత్ సరాఫరాకు అంతరాయం ఏర్పడింది. అలాగే ముల్కలపల్లి వద్ద విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. అలాగే నర్సింహులపేట, నెల్లికుదురు, దంతాలపల్లి, చిన్నగూడూరు మండలాల్లోని పలు గ్రామాల్లో సైతం భారీ వర్షం కురిసింది.

## పారదర్శకంగా ధృవపత్రాలు పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే







**ఆసిఫాబాదా అక్టోబర్ 3, నవభూమి న్యూస్ :** ఉపాధ్యాయ నియామకాలలో భాగంగా చేపడుతున్న ధ్రువపత్రాల పరిశీలన పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 341 ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఒక్కో పోస్టుకి ముగ్గురు చొప్పున ధ్రువపత్రాలను పరిశీలించడం జరుగుతుందని, ఇందు కొరకు 766 మంది అభ్యర్థులను పిలవడం జరిగిందని, ఇప్పటి వరకు 157 మంది అభ్యర్థులు రావడం జరిగిందని తెలిపారు. ఈ నెల 5న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ ముగుస్తుందని, అభ్యర్థులు సకాలంలో వచ్చి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు.

## పారిశుధ్య పనుల్లో నిమగ్నమైన మాజీ ఉప సర్పంచ్

**కాటారం,అక్టోబర్ 3 నవభూమి ప్రతినిది,:**కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్డి కాలని లో గురువారం రోజున కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ తన స్వంత ఖర్చులతో జేసిబి సహాయంతో డ్రైనేజీలో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తీయించాడు.ఓపెన్ ప్లాట్ లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి,చెత్తా చెదారాన్ని తొలగించాడు.రెడ్డి కాలని వాసులు,దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు సమస్యను నాయిని శ్రీనివాస్ కు తెలుపగా వెంటనే స్పందించి పారిశుధ్య పనులు చేపట్టిన ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ కు కాలని వాసులు ధన్యవాదాలు తెలియజేసారు.



# చిరు వర్షానికే అతకుతలం

- వర్షపు నీటిలో కొట్టుకుపోతున్న చిరు వ్యాపారుల సామాగ్రి
- అయినా పట్టించుకోని గ్రామ సభ సిబ్బంది
- ప్రతినిత్యం ఇది తంతు







**కౌడిపల్లి (నవభూమి) :** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్నటువంటి వ్యాపార సముదాయాలకు చిరువర్షమే ఆటం కలిగిస్తుందని వ్యాపారులు వాపోతున్నారు చిరు వర్షానికి వారి పెట్టుబడి పెట్టినటువంటి కూరగాయలు ఇతర సామాగ్రి వర్షంలో తడిసి ముద్దయి వారికి చాలా నష్టం కలిగిస్తుందని ఇవేమీ గ్రామపంచాయతీ వారికి కనిపించడం లేదని చిరు వర్షం పడితే చాలు వ్యాపార సముదాయంపై వర్షపు నీరు కొట్టుకుపోవడంతో పాటు వ్యాపార సామాగ్రి నీటిలో తడిసి ముద్దయిపోవడంతో పాటు నీటిలో కొట్టుకుపోవడం ఇలా ప్రతి గురువారం జరుగుతూనే ఉంది అయినా ఇప్పటివరకు గ్రామపంచాయతీ కి సంబంధించినటువంటి వారు ఎలాంటి వ్యాపార సముదాయానికి కావలసినటువంటి షెడ్లు విషయంలో గానీ ఇతర సామాగ్రి విషయంలో గానీ వాటిని సమకూర్చుక పోవడం మార్కెట్లో షెడ్లు ప్రకారం సాంక్షన్ అయినటువంటి బిల్డింగ్ ను కూడా నిర్మాణ దశలోనే ఉంచడం విడ్డూరం ఇది ఏళ్ల తరబడి నడుస్తున్న ఇప్పటివరకు పట్టించుకోని నాథుడే లేడు పదవులు ఉన్న సమయంలోనే చేస్తామని చెప్పడం రాజకీయ నేతలకు సాటి ఇప్పటివరకు ఎలాంటి రాజకీయ నేతగాని మార్కెట్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపకపోవడం సరైన రోడ్ల సౌకర్యం కల్పించకపోవడం విడ్డూరం మార్కెట్కు వచ్చినటువంటి మహిళలకు టాయిలెట్/ బాత్రూం విషయంలో కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించే అధికారులను చూడడం కౌడిపల్లి కె దక్కుతుందని వారు వాపోయారు దీనిపై ప్రత్యేక అధికారులు స్పందించాలని మార్కెట్ చిరు వ్యాపారుల కోరిక అని అని వారు తెలిపారు అలాగే మాపై దృష్టి సారించి మార్కెట్ చేయడానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే మహిళలకు సరైన సదుపాయాలు లేకపోవడం మార్కెట్లో విపరీతమైనటువంటి దొంగలు బెడద తప్పని విషయం ప్రతి గురువారం కౌడిపల్లి పోలీస్ పరిధిలో కేసులు నమోదు కావడం సెల్ఫోన్లో చోరీలని ,హ్యాండ్ బ్యాగుల చోరీలని పదేపదే రావడం విశేషం ఇలా జరుగుతున్న ఇప్పటివరకు కౌడిపల్లి మార్కెట్ యార్డ్ లో ఎలాంటి సిసి కెమెరాలు గాని లేకపోవడం విడ్డూరం ఈరోజు గురువారం కావడంతో తేలికపాటి వర్షానికి వ్యాపారం చేయడానికి వచ్చినటువంటి వ్యాపార వేతలు మార్కెట్ సమయానికి అనుకూలంగా ఉన్నటువంటి సమయంలో తేలికపాటి వర్షం రావడంతో వర్షపు నీరు ఎక్కువవడంతో వారి యొక్క కూరగాయలు ఇతర సామాగ్రి వర్షపు నీటిలో కొట్టుకపోవడం గమనార్థం ఈ విషయంపై మార్కెట్ యాడ్లో వ్యాపారవేతలు వారి యొక్క బాధను విడిపించుకున్నారు ఇప్పటివరకు కౌడిపల్లి మండలంలో వ్యాపార సమయానికి కేటాయించినటువంటి భవన నిర్మాణం పూర్తి కాకపోవడం విడ్డూరమని తెలిపారు ప్రస్తుత ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా వ్యాపార సముదాయానికి కావాల్సినటువంటి వారి భవన నిర్మాణ కార్యక్రమం పూర్తి చేయాలని వాపోయారు ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి కౌడిపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సహకరించాలని వారు ప్రాధేయపడ్డారు.

# నేటి నుంచి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**చెన్నూర్-నవభూమి :** దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో అన్ని మండలాల్లోని దుర్గాదేవి ఆలయాలు, మండపాల్లో నిర్వాహకులు, భక్తులు ఏర్పాట్లు చేశారు. విజయదశమికి ముందు నవరాత్రుల్లో తొమ్మిది రోజుల్లో అమ్మవారిని తొమ్మిది రూపాల్లో పూజిస్తాం. ప్రతి అవతారానికీ ఒక అర్థం ఉంది. ప్రతిదేవి పూజ వెనుక ఆధ్యాత్మిక విశిష్టత ఉంది. స్వస్తి శ్రీ క్రోధినామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి మూడో తేదీన గురువారం నుంచి 12వ తేదీ శనివారం విజయదశమి వరకు వైభవంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం మండపాలను ఏర్పాటు చేసి, ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో నిర్వాహకులు అలంకరించారు.తొమ్మిది రోజులు.. తొమ్మిది రూపాలు మొదటి రోజు గురువారం అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిస్తుంది. ఈ సందర్భంగా శాంతిపాఠం, దీపారాధన, నవరాత్రోత్సవ సంకల్పంతో పలు విధాలా పూజలందుకుంటుంది. సాయంత్రం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది. రెండో రోజు శుక్రవారం గాయత్రీ దేవి అవతారంలో, మూడో రోజు అన్నపూర్ణాదేవిగా, నాలుగో రోజు



వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవిగా, ఐదోరోజు లలితా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమివ్వనున్నారు. ఆరో రోజు మహాలక్ష్మీదేవి అవతారంలో, ఏడో రోజు సరస్వతీ దేవి అవతారంలో, ఎనిమిదో రోజు కనకదుర్గాదేవి, తొమ్మిదో రోజు మహిషాసుర మర్ధని దేవి అవతారంలో దర్శనమిస్తుంది. పదో రోజు రాజరాజేశ్వరీ దేవి అవతారంలో దర్శనమిస్తుంది. అదే రోజు సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర ఉంటుంది.

# అమ్మ వారి దీక్ష తీసుకున్న బిజెపి కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు

## రానున్న రోజుల్లో అమ్మవారి ఆశీస్సులతో కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో సుఖంగా ఉండాలని అమ్మవారిని దర్శించుకున్న , బిజెపి నేత ఎల్లేని





**వీపనగండ్ల అక్టోబర్ 4 నవభూమి :** కొల్లాపూర్ నియోజక వర్గంలో నేటి నుంచి దసరా వరకు కొనసాగే శరన్నవారోత్సవాల్లో భాగంగా దుర్గామాత దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ,,, కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పంటలు మంచిగా పండి రైతులందరూ సుఖసంతోషలతో సుబిక్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారి దీక్షను తీసుకున్నారు. అలాగే అమ్మవారి ఆశీస్సులతో రానున్న రోజుల్లో సస్యశ్యామలంగా నియోజకవర్గంలో ఉన్న ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు బ్రాహ్మణులు, జిల్లా నియోజకవర్గ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభం

## ప్రతి ఏటా విగ్రహ దాత మంగల్పర్తి సందీప్

**కౌడిపల్లి (నవభూమి) :**మండలంలోని గురువారం మొదటి రోజు అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవి గా అలంకరించి గ్రామ పురోహితులు కోలాచల రాజేశ్వర శర్మ గారు ప్రత్యేక పూజలు చేయాగా అమ్మవారి మాల స్వీకరించిన యూత్ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు మన గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు పూజలలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు. దుర్గాభవాని యూత్ సభ్యులకు మీ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.




# పిసి జ్యువెలర్ లిమిటెడ్ బోర్డ్ 1:10 స్టాక్ స్ప్లిట్‌ని ఆమోదించింది

## బ్యాంక్ ఆఫ్ ఇండియా కంపెనీ ద్వారా వన్ టైమ్ సెటిల్మెంట్ ప్రతిపాదనను ఆమోదించింది

**హైదరాబాద్, 03 అక్టోబర్ (నవభూమి) :** భారతదేశంలో ప్రముఖ మరియు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆభరణాల రిటైల్ గొలుసులలో ఒకటైన పిసి జ్యువెలర్ లిమిటెడ్, 1:10, సబ్ డివిజన్ నిష్పత్తిలో ఇప్పటికే ఉన్న ఈక్విటీ షేర్ల సబ్-డివిజన్/స్ప్లిట్‌ను తమ బోర్డు ఆమోదించినట్లు ప్రకటించింది. 1 షేర్ నుండి 10 షేర్లలో. ప్రతి ఈక్విటీ షేర్ యొక్క ప్రతిపాదిత సబ్-డివిజన్ / స్ప్లిట్ కోసం సభ్యుల ఆమోదం మరియు కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క క్యాపిటల్ క్లాజ్ యొక్క తదనుగుణంగా మార్పు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తీసుకోబడుతుంది.ఇంకా, ఆగస్ట్ 8, 2024న జరిగిన ఎక్స్‌ట్రా-ఆర్డినరీ జనరల్ మీటింగ్‌లో సభ్యుల ఆమోదం మరియు బిఎస్ఇ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నుండి పొందిన 'ఇన్ ప్రిన్సిపల్ అప్రూవల్స్' ప్రకారం, ప్రిఫరెన్షియల్ ద్వారా 11.50 కోట్ల పూర్తిగా కన్వర్టబుల్ వారెంట్ల కేటాయింపు ప్రమోటర్ గ్రూప్ కేటగిరీకి చెందిన ప్రతిపాదిత కేటాయింపుదారులలో ఇద్దరికి ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ప్రాతిపదికన కేటాయింపు. ఇటీవల, కంపెనీ సమర్పించిన వన్ టైమ్ సెటిల్మెంట్ ("ఓ టి ఎస్") ప్రతిపాదనకు బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఆమోదాన్ని తెలియజేసినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ బకాయిలు చెల్లించడానికి ఓ టి ఎస్ ని ఎంచుకుంది. ఆమోదించబడిన ఓ టి ఎస్ యొక్క నిబంధనలు మరియు షరతులు సెటిల్‌మెంట్ కింద చెల్లించవలసిన నగదు మరియు ఈక్విటీ భాగాలు, సెక్యూరిటీల విడుదల తనఖా పెట్టిన ఆస్తులు మొదలైనవి. ఈ ఆమోదంతో, మొత్తం పద్నాలుగు కన్సార్టియం సభ్య బ్యాంకులు కంపెనీ గతంలో సమర్పించిన ఓటిఎస్ ప్రతిపాదనను ఆమోదించాయి.ఇంతకుముందు, కంపెనీ "క్యూ1 ఎఫ్ వై25" కోసం ఒక నక్షత్ర మలుపు కథనాన్ని నివేదించింది. కంపెనీ తన కస్టమర్ ట్రస్ట్ మరియు గుడ్‌విల్‌ను తిరిగి పొందడం ప్రారంభించింది, దీని ఫలితంగా దాని టాప్‌లైన్ మరియు లాభదాయకతలో విపరీతమైన వృద్ధి ఏర్పడింది.

# మొదటిరోజు దేవీ నవరాత్రుల అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతరించిన అమ్మవారిని దర్శించుకున్న గ్రామ పెద్దలు మహిళలు



**వీపనగండ్ల అక్టోబర్ 4 నవభూమి :** వీపనగండ్ల మండల కేంద్రంలో దేవీ నవరాత్రుల సందర్భంగా బస్టాండ్ అవర్ణలో రచ్చకట్ట దగ్గర మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా అవతరించడం జరిగింది, భక్తులు అమ్మవారిని మహిళలు దంపతులు కూర్చొని దర్శించుకున్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా వీపనగండ్ల మండల ఆయా గ్రామంలో దేవీ నవరాత్రులు చాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ రైతులు మహిళలు చిన్నారులు తదితరులు మొదటి రోజు అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్ స్టాండ్ ఆవరణలో అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, రచ్చకట్ట అమ్మవారి ఆలయం సభ్యులు భారీ ఎత్తున పూజలు నిర్వహించారు.



# బతుకమ్మ వైభవం ఆడబిడ్డల సంబురం..





**హనుమకొండ-నవభూమి :** తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో వాకిళ్లన్నీ పూదోటలయ్యాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడబిడ్డలు ఆడిపాడగా ఊరూవాడన సంబురం అంబరాన్నంటింది. తొలిరోజు బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ పండుగ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వైభవంగా జరుగగా చిన్న,పెద్దా, అంతా కలిసి ఉయ్యాల పాటలతో హోరెత్తించారు.పట్టణాలు, జిల్లాకేంద్రాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో ప్రధానకూడళ్లు, ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. ఎప్పటిలాగే హనుమకొండలోని వేయిస్తంభాల ఆలయం ఆడబిడ్డలతో కోలాహలంగా మారింది. చాలాచోట్ల వర్షం కురిసినా వానలోనూ సంతోషంగా ఆడిపాడారు. అలాగే యువతులు, చిన్నారులు తాము అలంకరించిన బతుకమ్మలతో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. ఆ తర్వాత వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు.

# ప్రత్తి చేనును పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**కాటారం,అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి:తేది:** బుధవారం రోజున కాటారం పోలీస్ స్టేషన్ లో వచ్చిన పిర్యాదు మేరకు రత్న రామచంద్రం పత్తి చెనును గురువారం రోజున యామన్ పల్లి గ్రామం,మహాముత్తారం మండలంలో కాటారం వ్యవసాయ అధికారి ఎస్.పూర్ణిమ,విస్తరణ అధికారులు స్థానిక రైతులతో కలిసి పరిశీలించడం జరిగినది.కొంత మేరకు పంట నష్టం జరిగిందని గుర్తించారు.దీని ఆధారంగా గురువారం రోజున కాటారం మండల కేంద్రం లోని క్రాంతికుమార్ ట్రేడర్స్ నందు మహాదేవపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు,కాటారం మండల వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించి దాదాపుగా 1,42,000/- విలువ గల సరియగు పత్రాలు లేనటువంటి పురుగు మందుల అమ్మకాలను గుర్తించి 15 రోజుల వరకు నిలిపి వేయడం జరిగింది.దీనితో పాటుగా ఈ షాప్ కు అనుబంధంగా ఉన్న గోధాం ను కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, వ్యవసాయ సహాయ సంచాలకుడు కే.శ్రీపాల్ ఆద్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఇట్టి తనిఖీల్లో కాటారం వ్యవసాయ అధికారి పూర్ణిమ, విస్తరణ అధికారులు,రాజన్న,సరిత,శివకుమార్,ప్రవలిక లు పాల్గొన్నారు.



